

కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన ఈఈ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండలంలోని కృష్ణాపురం జలాశయాన్ని జిల్లా ఈఈ మురళి కుమార్ శుక్రవారం పరిశీలించారు. జలాశయంలో నీటి మట్టం తీవ్రంగా పెరగడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జలాశయం గేట్లను, సైరన్ పనితీరును పరిశీలించారు. మంజూరైన నిధులతో యంత్ర భవనాల పునర్నిర్మాణ పనులకు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. డీఈఈ వరప్రసాద్ రెడ్డి, ఏఈఈ భాస్కర్, జలాశయ చైర్మన్ అణ్ణామళై, అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, రాజా, చిరంజీవి, రాజా పాల్గొన్నారు.



కృష్ణ పురం డ్యాంను పరిశీలిస్తున్న ఈఈ

జిల్లాలో భారీ వర్షాలు

- నిండిన చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- వీ కోటలో కూలిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్, వికోట

వీ కోట మండలంలో శుక్రవారం 90.5 ఎంఎంల భారీ వర్షపాతం నమోదు అయ్యింది. మండలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు జలకలను సంతరించుకున్నాయి. అదేవిధంగా కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు గంగమ్మ ఏరు జలకలను సంతరించుకుంది. ఎర్రంపల్లి సమీపంలో వెంకటపల్లి నుంచి జవ్వనపల్లి క్రాస్ వరకు ప్రవహిస్తున్న హంద్రీ- నీవా కాలువకు అమర్చిన పైపుల ద్వారా కాలువ నుండి నీరు దిగువకు ప్రవహిస్తోంది. తోటకనుమ సమీపంలోని 220 కెవి సబ్ స్టేషన్ నుంచి వీకోట సబ్ స్టేషన్‌కు వచ్చే మెయిన్ లైన్‌కు సంబంధించి రెండు విద్యుత్ స్తంభాలు ఈ నీటి ప్రవాహం కారణంగా విరిగిపడ్డాయి. దీంతో గురువారం అర్ధరాత్రి నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకొంది. సమాచారం అందుకున్న ట్రాన్స్కో ఏఈ రామకృష్ణ నేతృత్వంలో విద్యుత్తు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ స్తంభాలను మార్చి లైన్ను పునరుద్ధరించే పనులు చేపట్టారు.



భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు

వికోట మండలంలో శుక్రవారం 90.6 ఎంఎంల భారీ వర్షపాతం నమోదు నమోదైంది. అలాగే అత్యల్పంగా రొంపిచెర్ల 3.0, సదుం 28.2, వెదురుకుప్పం 6.4, నింద్రా 6.2, విజయపురం 16.2, నగరి 45.6, కార్వేటినగరం 36.8, పెనుమూరు 5.6, పూతలపట్టు 9.2, ఇరాలా 15.0, సోమల 26.8, చౌడేపల్లె 20.0, పుంగనూరు 24.6, పెద్దపంజాని 43.2, గంగవరం 57.8, తవణంపల్లె 34.2, ఎస్ఆర్ పురం 19.2, గంగాధరనెల్లూరు, 37.0, చిత్తూరు అర్బన్ 51.4, చిత్తూరు రూరల్ 45.6, పలమనేరు 48.2, బైరెడ్డిపల్లె 92.4, శాంతిపురం 35.2, గుడుపల్లె 20.4, కుప్పం 36.0, రామకుప్పం 88.0, బంగారుపాలెం 52.0, యాదమర్రి 68.4, గుడిపాల 80.4, పాలసముద్రం 19.4 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది.



కూలిన విద్యుత్ స్తంభాలను సరిచేస్తున్న విద్యుత్ అధికారులు

నిండుకుండలా నుంజర్ల ప్రాజెక్టు..

యాదమరి: మండల పరిధిలోని భూమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో నుంజర్ల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిపోయింది. గత మూడు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో తమిళనాడు అటవీ ప్రాంతం నుండి వరద నీరు అధికంగా రావడంతో నుంజర్ల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి నీరు దిగువకు పారుతోంది. దీంతో నీవానది లో నీటి ప్రవాహం సైతం పెరిగింది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ఉండడంతో నుంజర్ల ప్రాజెక్టు పరిధిలోని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



నుంజర్ల ప్రాజెక్టు

నీవా నది పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

చిత్తూరు అర్బన్: వర్షాల నేపథ్యంలో నీవానది పరివాహక ప్రాంతాల ప్రజలను నగరపాలక అధికారులు అప్రమత్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిసనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు తేనెబండ, వీరభద్ర కాలనీ, ధర్మరాజుల గుడి తదితర ప్రాంతాల్లో నీవా నది కల్వర్టరు, వంతెనలు వద్ద ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా జేసీబీతో వ్యర్థాలను తొలగించే పనులు చేపడుతున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వర్షాకాలం ముందుగానే నీవా నదిలో పూడికతీత, ముళ్లకంపలు తొలగించే పనులు పెద్దఎత్తున చేపట్టడం వలన ప్రస్తుతం నీవా నదిలో నీటి ప్రవాహం సాఫీగా సాగిపోతున్నట్లు నగర కమిషనర్ తెలిపారు.



వర్షపు నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న నగర కమిషనర్

నదీ పరివాహక ప్రజలకు రక్షణ కల్పించాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

చిత్తూరు అర్బన్: చిత్తూరులోని నీవానది పరివాహక ప్రజలకు రక్షణ కల్పించాలని, నగరంలో వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు శుక్రవారం డిమాండ్ చేశారు. భారీ వర్షాల వలన నీవా నది ప్రవాహం ప్రారంభమైందని, ఎక్కువైతే గతంలోలా ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం గతంలో అనేకసార్లు నదీ పరివాహక ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మించి ప్రజల రక్షణ కల్పించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే అన్నారు. ప్రస్తుత కూటమి నాయకులు ఎన్నికల అప్పుడు హామీ ఇచ్చి ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదని విమర్శించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చిత్తూరు నగరానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రహరీ గోడ, డ్రైనేజీ వ్యవస్థకు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిశ్రమలకు భూములు ఇవ్వలేం..

- రోడ్డుపై బైఠాయించిన రైతులు
- వారం రోజులుగా భూ సర్వేను అడ్డుకుంటున్న వైనం
- ఉన్న భూమి కూడా లాక్కోవద్దంటున్న ప్రజలు

ప్రజాశక్తి- రామకుప్పం:

మండలంలోని మణీంద్రం పంచాయతీలో పరిశ్రమల ఏర్పాటుకు తమ భూములను ఇవ్వబోమని రైతులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు పూనుకున్నారు. గత వారం రోజులుగా మణింద్రం పంచాయతీలో జరుగుతున్న భూ సర్వేను రైతులు అడ్డుకుంటున్నారు. గ్రామ సచివాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి భూములు కోల్పోతే తమ జీవనోపాధి కోల్పోతామని, గతంలో రెండు దాఫాలుగా భూ సేకరణ చేసి మినీ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి భూమినిచ్చి సహకరించామన్నారు. అలాగే హంద్రీ-నీవా కాలువ, అండర్ గ్యాస్ పైపులైన్ ఏర్పాటుకు భూములు ఇచ్చామని ఇప్పుడు మిగిలిన అర్ధ ఎకరా, ఎకరా భూములను కూడా పరిశ్రమల స్థాపనకు ఇస్తే తమ జీవితాలు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రామకుప్పం మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లో భూమిని సేకరించి అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తరుణంలో రైతులను ఇలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని వేడుకున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మణింద్రం పంచాయతీ వీఆర్వో తాజ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థానిక పోలీసులు రోడ్డుపై బైఠాయించ కూడదని రైతులకు విన్నవించడంతో వారు ఆందోళన విరమించారు.



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

రైతులతో మాట్లాడుతున్న వీఆర్వో, పోలీసులు



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే విధులు

బిఎల్‌వోలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి: డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటరు సమగ్ర వివరణ, ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్ఓ కే.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రంలో జిల్లా పరిధిలోని చిత్తూరు, నగరి, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, బిఎల్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్ట్రోల్ డేటా అనే అంశంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియను అమలు చేసే ఆలోచనలో భారత ఎన్నికల సంఘం ఉందన్నారు. బిఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ధ్రువీకరణ చేస్తారని, ఓటర్ పుట్టిన ప్రదేశం గురించి వివరాలను సేకరిస్తారని, వయోజనులకు ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులను చేపట్టడానికి ఎన్నికల సంఘం చేపట్టే ఇది ఒక ప్రత్యేక డ్రైవ్ అని, సాధారణంగా ఎన్నికలకు ముందు ఈ రకమైన రివిజన్ జరుగుతుందని అన్నారు. చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, చిత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఆర్‌డిఓ నగిరి అనుపమ, చిత్తూరు అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిఆర్ఓ, ఎన్నికల అధికారులు

ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేయాలి

జాయింట్ సీఈవో వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్నికలకు సంబంధించిన 2025 సంవత్సరాల ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేయాలని ఎన్నికల కమిషన్ జాయింట్ సీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్టోరల్ డేటా శిక్షణ కార్యక్రమంపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్టోరల్ (ఓటర్లు)పై పరిశీలన చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియను ఈనెల 26వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలో నిర్లిప్తంగా ఉండరాదని సూచించారు. జిల్లా కలెక్టరేట్లో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, డిఆర్ఓ, కే.మోహన్ కుమార్, నగిరి, చిత్తూరు, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ మహాసభలకు జిల్లా ప్రతినిధులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలు రెండు రోజులు పాటు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం చిత్తూరు జిల్లా నుంచి ప్రతినిధి వర్గం బయలుదేరింది. చిత్తూరు రైల్వేస్టేషన్లో వారిని సాగనంపుతూ యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడారు. అంగనవాడీ సమస్యలపై గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలను అనుభవాలను గుణపాఠాలను చర్చించి భవిష్యత్తులో సమస్యలు పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేయడానికి మహాసభల్లో తీర్మానాలు చేయబడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచలేమని చెప్పడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రకాల పనులు చేయించుకుంటూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరైనది కాదన్నారు. ఈ మహాసభలో నూతన కమిటీని ప్రజాస్వామ్య పద్ధతులో ఎన్నుకొని నూతన కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షకీలా నాయకత్వంలో నాయకులు విజయ, శోభ, సుభాషిని, కోకిల, కళావతి, చెంచులక్ష్మి వెళ్లడం జరిగింది.



చిత్తూరు రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరుతున్న అంగన్వాడీలు

శ్మశానానికి దారి ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం ఒంటిళ్ల ప్రజల వినతి మేరకు శ్మశానానికి అప్రోచ్ మంజూరుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం గుడిపాల మండలం ఏఎల్.పురం పంచాయతీలో కలెక్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గతంలో పిజిఆర్ఎస్‌లో ఒంటిళ్ల గ్రామస్తులు తమ గ్రామం మీదుగా ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టడంతో శ్మశానానికి వెళ్లడానికి దారి లేకుండా పోయిందని, దీని కారణంగా మరణించిన వారి దహన సంస్కారాలకు అవస్థలు పడుతున్నామని వినతి సమర్పించిన నేపథ్యంలో శ్మశానవాటికకు వెళ్లడానికి ప్రత్యామ్నాయంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామస్తులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే చలిచీమలపల్లి గ్రామంలో చెరువు పొంగి గ్రామం మీదుగా వెళుతుండడంతో గ్రామస్తుల ఇబ్బందులు గుర్తించి కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ డీఈని కలెక్టర్ ఆదేశించారు. ఏఎల్.పురం జెడ్పీ హైస్కూల్‌ని తనిఖీ చేశారు. టాయిలెట్స్, కూలి పోయిన కాంపౌండ్ వాల్ మరమ్మతుల కొరకు రూ.5లక్షలు మంజూరు చేశారు. పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర నివేదిక తయారుచేసి సమర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గుడిపాల తహశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డీఈ, తదితరులు పాల్గొన్నారు.



చలిచీమలపల్లిలో చెరువు పొంగి గ్రామాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

ప్రజాశక్తి-కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా దస్తా వేజు లేఖరుల పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుప్పం సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన పలు నిబంధనలు కారణంగా ఇబ్బందులు పడుతున్నామని దస్తావేజు లేఖరులు కుప్పం సబ్ రిజిస్టర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఆధార్, ఓటిపి స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఇంటి ఆసుల రిజిస్ట్రేషన్ తదితర నిబంధనల కారణంగా దస్తావేజు తయారీ అన్నది ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పలమనేరు: పలమనేరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఆవరణలో దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమం 20వ తేదీ శనివారం కూడా కొనసాగుతుందని వారు తెలిపారు.



కుప్పంలో..



పలమనేరులో..

'పిఎంఎఫ్ఎంఈ'ను సద్వినియోగం చేసుకోవాలి: పీడీ

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): పీఎం ఎఫ్ఎంఈ పథకాన్ని స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిఆర్డిఏ సమావేశం మందిరంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎం ఎఫ్ఎంఈ) సంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని అన్నారు. వ్యవసాయం దాని అనుబంధ శాఖలపై అవగాహన ఉన్న ప్రతి ఒకరు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఆధునిక సాంకేతితో సంఘటిత రంగాల్లో వ్యాపారస్తులుగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా టమాటా, మామిడి, బెల్లం జామ తదితర ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అణువైన ప్రాంతమని. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ పథకం ద్వారా యూనిట్ వ్యయంలో లబ్ధిదారుల వాటా 10 శాతం పెట్టుబడిగా పెడితే ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పించడంతోపాటు 35 శాతం సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. ఈ వ్యాపారానికి సంబంధించి ఆధునిక పద్ధతులు, పరికరాలు వినియోగం, తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మధ్య తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి అనువైన వాతావరణం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇందుకు తమ శాఖ ద్వారా సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన, ప్రభుత్వపరంగా చేయూత, మార్కెటింగ్, ఆధునిక పద్ధతులు పరికరాలు వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధి మ్యాజ్యూస్, డిపిఎం రవికుమార్, ఏపీఎం మధు, ఏపీఎం సుబ్బారెడ్డి, ఏపీఎం గోపాల్ రెడ్డి, ఏపీఎం హేమ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శ్రీదేవి

వసతి గృహం, పాఠశాలలో మౌలిక సదుపాయాలకు

నిధులు మంజూరు చేస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి- పూతలపట్టు: మండలంలోని పి. కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం, మాడెల్ స్కూల్‌లో పెరిగిన విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైన మౌలిక సదుపాయాలకు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పూతలపట్టు మండలం పి. కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం, మాడెల్ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపి ల్యాడ్స్ కింద రూ.25 లక్షలతో పూర్తి చేసిన భవన నిర్మాణాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.కొత్తకోట ఎస్సి బాలుర వసతి గృహంలో గతంలో 20 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం వారి సంఖ్య 70కి పెరిగిందని, వారి వసతికి అనుగుణంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా విద్యార్థుల గదులకు అవసరమైన మరమ్మతులు, అదనపు పడక గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలపారు. అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మాడెల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో విద్యార్థుల సంఖ్య 20 నుండి 101కి పెరిగిందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. వీటితో పాటు ఆర్ఓ ప్లాంట్, ఐఎఫ్‌పి ప్యానల్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రిల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సాంఘీక సంక్షేమాధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో ఆక్టోపస్ మాక్ డ్రిల్



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో పెంచల కిషోర్

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఆక్టోపస్ ఆధ్వర్యంలో రాత్రి ఆలయం మూసిన అనంతరం ఆక్టోపస్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో పెంచకిషోర్ తెలిపారు. ఉగ్రవాద నిరోధక వ్యాయామం నిర్వహించడానికి పోలీసు శాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, ఆరోగ్య శాఖల అధికారులు, ఏఎస్పీలు రాజశేఖర్ రాజు, నందకిషోర్, ఆక్టోపస్ డీఎస్పి తిరుమలయ్య వారి ఆధ్వర్యంలో ఆలయ భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పి సాయినాథ్, సిఐ శ్రీధర్ నాయుడు, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, ఈఈ వెంకటనారాయణ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏఈ శివాంజనేయులు, పవన్, కాణిపాకం ఎస్సై నరసింహులు, ఆక్టోపస్ బృందం పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలపై ప్రత్యేక సమీక్ష

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో శుక్రవారం మాతా శిశు మరణాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ఆగస్టు నెలలో మొత్తం 1 మాతృ మరణం, 7 శిశు మరణాలు నమోదు కాగా అవి 7 మరణాలు పిహెచ్‌సిలలో సంభవించాయన్నారు. తిరుపతి ఎస్వీఆర్ఆర్‌లో 4, కుప్పం పిఎస్ ఆసుపత్రిలో 2, చిత్తూరు ప్రభుత్వ ఆసుప్రతిలో 1 శిశువు చనిపోవడం జరిగిందన్నారు. కావున ప్రతి గర్భిణీ స్త్రీకి అందించాల్సిన వైద్య సేవలు, బిపి, షుగర్, రక్త పరీక్షలు, రక్తహీనత ఉంటే సుక్రోజ్ ఇంజక్షన్లు పిహెచ్‌సిల్లోనే అందించాలని, దీర్ఘకాలిక లోపాలు ఉంటే పై ఆసుపత్రులకు రిఫర్ చేసి, పౌష్టికాహార లోపం లేకుండా ముందస్తు ప్రణాళికలు వేసుకొని సేవలు అందించినట్లయితే ఏలాంటి మరణాలు జరగవని తెలిపారు. డాక్టర్ హనుమంతరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, డాక్టర్లు ఉషశ్రీ, లత, ప్రశాంతి, ప్రవీణ, అనూష, సునంద, సింధూర, పద్మాజరాణి, సాయి కిరణ్, రోజరానీ, శ్యామ్ సుగుణ కుమారి, మోహన్ బాబు, జయరాముడు పాల్గొన్నారు.

ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు

పజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక పరిధిలో మాపాక్షి డివిజన్, శేషాచలపురం ఎస్టి కాలనీలో పలువురు చిన్నారులు, విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలను కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ అందించారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో విద్యార్థులకు, చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం గుర్తించి వారి తల్లిదండ్రులకు జనన ధ్రువీకరణ పత్రాలను అందించారు. జనన ధ్రువీకరణ పత్రాలు ఆధారంగా పిల్లలు, విద్యార్థులకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

దారి చూడని శ్మశాన వాటికలు

- దశాబ్దాలు గడుస్తున్నా తీరని కష్టాలు
- వంకలు, వాగులు, చెరువులే శ్మశానాలు
- స్పందించని ప్రభుత్వ అధికారులు
- దయనీయంగా దళితుల జీవనం

ప్రజాశక్తి-పలమనేరు రూరల్ (గంగవరం): మండలంలోని పలు గ్రామాల్లో దళితుల దళితవాడల శ్మశానాలకు కరువయ్యాయి. దశాబ్దాలు గడుస్తున్నా కనీసం శ్మశాన వాటికలకు దారి కూడా కల్పించలేదని దుస్థితిలో ప్రభుత్వాలు వున్నాయి. దారులు లేకపోవడంతో ముళ్ళ పొదల్లో నడుచుకుంటూ వెళ్ళాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో దళితులకు శ్మశాన వాటికలకు మృతదేహాలను తీసుకువెళ్లాలంటే దుర్భర పరిస్థితి నెలకొంది. ఎన్ని ఏళ్ళుగా నాయకులను, అధికారులను అభ్యర్థిస్తున్నా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని దళితులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని నాయకులు గొప్పలు చెబుతున్నారే తప్ప నాయకులు, అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదని దళితులు వాపోతున్నారు.

దారి చూడని శ్మశాన వాటికలు

గంగవరం మండలంలో 16 పంచాయతీలు, 124 గ్రామాలు వున్నాయి. అందులో 63 దళితవాడలు ఉన్నాయి. ఇందులో మేజర్ పంచాయతీలు అయిన గంగవరం, కీళ్లపట్ల , గంగ్రాజు పల్లి, కలగటూరు పంచా యతీలలో 150 కుటుంబాల నుండి 200 కుటుంబాల వరకు దళితులు జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దళితుల సంబంధీకులు ఎవరైనా చనిపోతే శ్మశానం లేకపోవడంతో వాగులు, వంకలు, చెరువులలోనే పాతి పెట్టాల్సి వస్తోంది. వీటికి దారులు కూడా లేకపోవడంతో అగ్ర కులస్తుల పొలాల నుండి వెళ్లాల్సి వస్తోంది. ఆ సమయంలో అగ్ర కులస్తులు వెళ్లనివ్వకుండా అడ్డు కుంటున్నారని దళితులు వాపోతున్నారు. వ్యవసాయ పొలాల్లో పంటలు లేని సమయంలో రైతులు పట్టించుకోకపోయినా పంటలున్న సమయంలో పంటలలో రాణి వెళ్లనివ్వడం లేదని పేర్కొంటున్నారు. 50 దళితవాడలకు పైగా కనీసం చెరువులకు వెళ్లడానికి కూడా దారులు లేవని అంటున్నారు.

దశాబ్దాలు గడుస్తున్నా తీరని కష్టాలు

ఈ విషయమై అనేకసార్లు అధికారులకు, నాయకులకు అర్జీలు రూపంగా సమర్పించామని ఎన్ని మానిటరింగ్ కమిటీ ల సమావేశాల్లోనూ ఒత్తిడి చేసినా అప్పటికి మాత్రం తప్పించు కోవడానికి అనేక రకాల మాటలు చెబుతున్నారని ఆ తర్వాత మరిచిపోతున్నారని తెలిపారు. శ్మశానాలకు దారి సౌకర్యం కల్పించిన దాఖలాలు లేవని అంటున్నారు.

గ్రీవెన్స్‌డేలో ప్రస్తావిస్తున్నాం

2022 సంవత్సరం నుండి కలెక్టర్లకు అర్జీ రూపంగా గ్రీవెన్స్‌డేలో నేరుగా ఫిర్యాదు చేశాం.. కలెక్టర్ అప్పటికప్పుడే మండల అధికారులకు వెంటనే దళితుల శ్మశానాలకి

దశాబ్దాలు గడుస్తున్నా తీరని కష్టాలు



2022 సంవత్సరం నుండి ఇప్పటి కలెక్టర్ కే సైతం అర్జీ రూపంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా నేరుగా ఫిర్యాదు చేశాం..కలెక్టర్ అప్పటికప్పుడే మండల అధికారులకు వెంటనే దళితుల శ్మశానాలకి భూమి కేటాయించి చూపించాలని ఆదేశాలు జారీ చేశారు.. అయితే మండల అధికారులు మాత్రం శ్మశానానికి కావాల్సిన ప్రాంతాన్ని మీరే చూపించాలని అనడం విడ్డూరంగా ఉంది. రెవెన్యూ అధికారులకు తెలిసిన ప్రాంతం మాకు ఎలా తెలుస్తుంది? అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలలో మాత్రం నాయకులు దళిత వాడ ప్రకి రకాల వాగ్దానాలు చేసి వెళ్లిపోతుంటారని మరల ఎన్నికలు వచ్చేదాకా దళితవాడలకు రారని అధికారుల సమ్మితో దళితులను పట్టించుకోవడంలేదు. వెంటనే స్పందించాలి.

- ఈశ్వర్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి.

పొలాల్లో వెళ్లేందుకు అనుమతించడంలేదు..



ఒవర్షాకాలం చెరువు నిండిపోతే ఆ పూడ్చిన ప్రాంతం మునిగిపోవడంతో ఏడాదికో ఒకసారైనా పెద్దలకు పూజా కార్యక్రమాలు నిర్వహించలేపోతున్నాం..

- రత్నమ్మ, దళితురాలు.

అర్జీలు అందిస్తున్నా స్పందన లేదు..



భూమి కేటాయించి చూపించాలని ఆదేశాలు జారీ చేశారు.. అయితే మండల అధికారులు మాత్రం శ్మశానానికి కావాల్సిన ప్రాంతాన్ని మీరే చూపించండి..' అని చెప్పడం విడ్డూరంగా ఉంది. రెవెన్యూ అధికారులకు తెలియని ప్రాంతం మాకు ఎలా తెలుస్తుందని అంటున్నారు. ఎన్నికలలో మాత్రం నాయకులు దళిత వాడ దరకరాల వాగ్దానాలు చేసి వెళ్లిపోతుంటారు. మళ్లీ ఎన్నికలు వచ్చేదాకా దళితవాడలకు రారు.

- సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ మండల కార్యదర్శి

దళితులను చిన్నచూపు!



అధికారులు తామూ దళితులని పట్టించు కోవడంలేదు. ఇలాంటి టప్పుడు అంబేద్కర్ ఆశయాలు ఎలా నెరవేర తాయి? దళితులకు ఎక్కడ ఏ పనులు కల్పిస్తున్నారు? ఏడాదికొకసారి శ్మశానానికి వెళ్లి నిర్వహించే కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలి? తమ పెద్దల కాలం నుండి ఎవరైనా చనిపోతే చెరువులో పూడ్చి పెడుతున్నాం.

- ముని, దళితుడు .



ముళ్ల పొదల్లో నడిచి శ్మశానం వద్దకు వెళుతున్న ప్రజలు

సబ్‌స్టేషన్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి -వి కోట : వికోట మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న లింగాపురం అన్నవరం సబ్‌స్టేషన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు ట్రాన్స్‌కో అధికారి ఇస్మాయిల్‌ను కోరారు. శుక్రవారం వి కోట మండల పరిధిలో పర్యటించిన ఎస్సీ ని కలిసిన ఆయన ట్రాన్స్‌కోలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలపై చర్చించారు. మండల పరిధిలో పాత సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. పట్టణ పరిధిలో చాలాచోట్ల కొత్త సర్వీసుల వినియోగం పెరగడం వల్ల సమస్యలు ఏర్పడుతుందని అక్కడ అవసరమైన లోడ్ మేరకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈఈ శ్రీనివాసమూర్తి, డీఈ జీవం కుమార్, ఏఈ రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మండల టిడిపి అధ్యక్షునిగా సుబ్రమణి



ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం టిడిపి నూతన అధ్యక్షునిగా ఎస్ సుబ్రమణిని నియమించినట్లు నియోజక వర్గ టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గుడిపల్లి మండలంలో టిడిపి బలోపేతానికి గత 22 సంవత్సరాల నుండి అహర్నిశలు పనిచేస్తూ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న ఇతనికి ఈ అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా... క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, నియోజకవర్గ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, నియోజకవర్గ నాయకులకు, గుడిపల్లి మండల నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

చెరువును తలపిస్తున్న సచివాలయం ఆవరణ

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): పలమనేరు రూరల్ మండలం కొల మాసనపల్లి పంచాయతీ కల్లాడు సచివాలయంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆవరణ పూర్తిగా నిండిపోవడంతో చెరువులు తలపిస్తోంది. సచివాలయానికి వచ్చే అర్జీదారులు, రైతులు ఆ నీటి నుండే సచివాలయంలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు మౌనం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ నీటిని బయటకు వెళ్లే మార్గాన్ని చూపించి అర్జీదార్లకు రైతులకు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు. కల్లాడు సచివాలయం నీటితోపాటు పిచ్చి మొక్కలకు నిలయంగా మారింది ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత పాటించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రభుత్వ కార్యాలయం ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏంటని విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ కార్యాలయం ఆవరణ లో పిచ్చి మొక్కలు తొలగించి అంటున్నారు. ప్రజలు సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని పలమనేరు టౌన్ ఎస్ఐ మురళీమోహన్ పేర్కొన్నారు.



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అవగాహనతోనే ఎయిడ్స్ అంతం

ప్రజాశక్తి -కుప్పం: ప్రజలకు అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మారిని అంతమొందించవచ్చుని కోర్ సంస్థ ప్రతినిధి ప్రవీణ పేర్కొన్నారు. కుప్పం మండలం మల్లానూరు జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలను ఎయిడ్స్ పట్ల అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రధానంగా విద్యార్థులు తమ చుట్టూ ఉన్న వారికి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన వుండాలి: ఎస్ఐ

ప్రజాశక్తి- పలమనేరు : ప్రస్తుతం సైబర్ క్రైంపై అవగాహన అవసరమని అర్బన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్ పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి, 'మీకు స్కాలర్‌షిప్ వచ్చింది. మీరు రూ.10,000 పంపకపోతే స్కాలర్‌షిప్ రాదు" అని భయపెడుతూ డబ్బులు స్వాధీనం చేసుకుంటున్నారన్నారు. పోలీస్ డ్రెస్ లో వీడియో కాల్ చేసి, డ్రగ్స్ కేసులు లేదా మహిళల ట్రాఫికింగ్ కేసులు మీపై నమోదయ్యాయని చెప్పి, డబ్బులు లెక్కించి తీసు కుంటున్నారన్నారు. ఇలాంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విజలాపురం విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి -రామకుప్పం: నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో విజలాపురం స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీ జట్టు, పరుగు పందెం నాలుగు వందలు, ఆరు వందల మీటర్లు, జావెలిన్ త్రో బాల్ కు శుక్రవారం నిర్వహించిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీకి ఎంపికైనట్లు తెలిపారు. దీంతో విద్యార్థులను మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు జ్ఞాపికను అందించి అభినందించారు.

నేడు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి మండల పరిధిలోని పత్రపల్లి తలరాలపల్లి దాసరపల్లి వరదరాలపల్లి రైతుసేవా కేంద్రాల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి యూరియా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి దీప తెలిపారు. యూరియా అవసరం ఉన్న రైతులు తమ ఆధార్ కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకం తప్పనిసరిగా తీసుకువచ్చి యూరియా తీసుకో వాల్సిందిగా తెలిపారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: చిరుధాన్యాలతో ఆరోగ్యమని మండల ప్రాథమిక వైద్యాధికారి లోహిత్ చెంగల్ రాయలు అన్నారు . శుక్రవారం మండలంలోని గుంతూరు, వంకరవారి పల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు కళ , కుట్టెమ్మ ఆధ్వర్యంలో పోషణ విలువల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోషణ విలువలు కలిగిన ఆహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ద్రాక్షాయిని, హెల్త్ సూపరువైజర్ రమాదేవి, అంగన్‌వాడీ సూపరువైజర్లు పామీద బేగం, కవిత, ఆశా వర్కర్ ,అంగన్‌వాడీ ఆయా గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.

రేపు మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 21న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు శుక్రవారం తెలిపారు. కుప్పం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఉచితంగా కంటి వైద్య పరీక్షలతో పాటు మందులను అందిస్తారని అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలను సైతం బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 939183399 నెంబరును సంప్రదించాలన్నారు.



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు

ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరులోని ఎరువుల దుకాణాలపై శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువుల నిల్వలను రైతులకు పొందుపరుస్తున్న బిల్లులను, స్టాకు బ్యాలెన్స్, గ్రౌండు బ్యాలెన్స్ ను పరిశీలించారు. ముందస్తు అనుమతి లేని రూ.5,30,000 లు విలువచేసే 20 మెట్రిక్ టన్నుల ఎరువులను నిలుపుదల చేశారు. ఇందులో భాగంగా స్థానికంగా బాలాజి ట్రేడర్, నాగ లగయ్య అండ్ సన్స్, మన గ్రోమోర్‌లో వ్యవసాయ అధికారులు తనిఖీ నిర్వహించారు.

నేడు విద్యుత్ కోత

ప్రజాశక్తి -విజయపురం (నగరి): నగరి, నింద్ర, విజయపురం మండలాల్లో సబ్ స్టేషన్ల నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏడీ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కూలిన 11 కెవి విద్యుత్ స్తంభం



కూలిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం రాత్రి కురిసిన వర్షాలకు కొత్తగా నాటిన 11 కెవి విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో ఓ పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. రాత్రి సమయంలో జన సంచారం తక్కువగా ఉండటంతో ప్రమాదం దాకా వెళ్లకపోయినా, ఉదయం పూట అదే పరిస్థితి ఉంటే మానవ నష్టానికి దారి తీసి వుండేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు గతంలో హెచ్చరిస్తూనే వున్నారు. అయినా అధికారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ ఈ ప్రాంతం పట్లా జనసంచారం అధికంగా ఉంటుంది. విద్యార్థు లు, వృద్ధులు, మహిళలు ప్రయాణించే ఈ మార్గంలో ఒరిగిన విద్యుత్ స్తంభం ప్రాణాలపై ముప్పుగా మారుతోంది. కాగా, కాలనీ ప్రజలు విద్యుత్ శాఖను తక్షణమే స్పందించి, ఒరిగిన స్తంభాన్ని మార్చి మరమ్మతులు పూర్తి చేయాలని డిమాండు చేస్తున్నారు. తాము ఓటు వేసింది భద్రత కోసం కాదా? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌టి కాలనీలో మౌలిక వసతులపై ఆరా

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయతీ దాసరపల్లి ఎస్టీ కాలనీలో మౌలిక వసతులపై పంచాయతీ సెక్రెటరీ శిరీష, వీఆర్వో ప్రభావతి ఆరా తీశారు. శుక్రవారం దాసరపల్లి ఎస్ టి కాలనీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా అని ఇంటింటికి వెళ్లి బాత్రూంలు, ఉన్నాయా? లేవా అని వారు సర్వే చేశారు. మీరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ నియాజ్ అలీ, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్ధన్ పాల్గొన్నారు.



మౌలిక వసతులపై సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కూరగాయలు వితరణ

ప్రజాశక్తి- శాంతిపురం: కాణిపాక ఆలయ నిత్య కైంకర్యమైన అన్నదాన సేవా కార్యక్రమానికి మండల జిల్లా పరిషత్ సభ్యులు ఎస్ శ్రీనివాసులు శుక్రవారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవాలయానికి 2 టన్నుల కూరగాయలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు మీడియా తో మాట్లాడుతూ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన సేవా కార్యక్రమానికి అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కూరగాయల వితరణ ద్వారా వరసిద్ధి వినాయక స్వామి కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిత్యాన్నదాన సేవకు ప్రతిసారి తమ వంతుగా ఈ కార్యక్రమానికి పూనుకుంటు న్నట్లు తెలిపారు. ముమ్ముందు తాము మరింత సేవ చేసేం దుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ జడ్పిటిసి శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు

కుప్పంలో సోలార్ వీధి దీపాలు

ప్రజాశక్తి-కుప్పం: సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో సోలార్ వీధి దీపాల ఏర్పాటు పై అధికారులు దృష్టి సాధించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కమతమూరులో సోలార్ విద్యుత్ దీపాలను ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, రెస్కో చైర్మన్ ప్రతాప్, రెస్కో ఎండి సోమశేఖర్ శుక్రవారం లంచనంగా ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ప్రత్యేకత ఇప్పటికే కుప్పంలో 50వేల ఇళ్లకు సూర్య కార్యక్రమంలో భాగంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తుండగా త్వరలోనే వ్యవసాయ పంప్ సెట్లకు సైతం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తారని, వీధి దీపాలకు సైతం సోలార్ టెక్నాలజీని వాడడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. ఒకప్పుడు కుప్పం ప్రాంతంలో విద్యుత్ వెలుగులు నింపేందుకు ఏర్పాటు అయిన కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ పరిధిలో నేడు సోలార్ విద్యుత్ వెలుగులు కాంతులను ఇస్తుందని సోలార్ విద్యుత్‌కు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, రెస్కో డైరెక్టర్లు తులసీనాథ్, అమీర్, శివ, ఆర్ముగం, అనసూయ తపాల్గొన్నారు.

అంతరిక్ష విజయంలో భారత్‌దే పైచేయి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): అంతరిక్ష విజయంలో భారత్‌దే పైచేయి అని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్పేస్ రివల్యూషన్ డే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతదేశం అంతరిక్ష రంగంలో సాధించిన విజయాలను, ఆర్యభట్ట ఉపగ్రహం నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధిని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. భాస్కర రాజు ప్రస్తుత శాస్త్రీయ పరిస్థితుల్లో స్పేస్ రివల్యూషన్ ప్రాముఖ్యతను వివరించారు. డా. ఇందిరా ప్రియదర్శిని అంతరిక్షంలో పంపిన లైకా కుక్క గురించి విద్యార్థులకు తెలియజేశారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి, కార్యక్రమ కోఆర్డినేటర్ డా. టీ. సుహాసిని అంతరిక్ష సాంకేతికత భూత, వర్తమాన, భవిష్యత్ .అంశాలను విశదీకరించారు. విద్యార్థులు 20 పోస్టర్ ప్రెజెంటేషన్లతో స్పేస్ రివల్యూషన్‌పై తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాశాల విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గిరీశ్ కుమార్, అరుణ కుమారి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు

పజాశక్తి -శాంతిపురం: జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గుంజార్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కనపల్లె గ్రామంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి కావలసిన సౌకర్యాలను గుర్తించడంలో భాగంగా శుక్రవారం నక్కనపల్లె గ్రామంలో ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, తహశీల్దారు శివయ్య , మండలంలోని వివిధ శాఖల మండల అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నక్కనపల్లె గ్రామంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి వ్యక్తిగత, సామాజిక అవసరాలు తెలుసుకునేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో నక్కనపల్లె గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి షెడ్యూల్డ్ తెగల వారు నివశిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మండలంలో ఇదివరకే శివరామపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడ్డువంక గ్రామంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి కావలసిన అన్ని వ్యక్తిగత అవసరాలైన రేషన్ కార్డు,ఆధార్ కార్డు,హెల్త్ కార్డు,జనన,మరణ ధ్రువ పత్రాలు, హౌసింగ్ నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్లు, దీపం గ్యాస్ మంజూరు తదితరాలు సమకూర్చి నట్లు, తాగునీటి సరఫరా,సిమెంటు రోడ్లు తదితర వసతులు సమకూర్చినట్లు తెలిపారు. ఈ నక్కనపల్లె షెడ్యూల్డ్ తెగల వారికి ప్రభుత్వం తరపున వ్యక్తిగత, సామాజిక వసతులు సమకూర్చేందుకు ప్రణాళికలు తయారు చేసి ఉన్నత అధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఇ.విజయరామిరెడ్డి, ప్రజా ప్రతినిధులు శ్రీరాములు రెడ్డి,మురుగేష్, కార్తీక్, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆదర్శ్,రవితేజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

క్రైం న్యూస్

ప్రేమ జంటలపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు పట్టణం జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒంటరిగా ఉన్న ప్రేమ జంటలను టార్గెట్ చేసి వారిని బెదిరించి, వారి వద్ద నుంచి నగలు డబ్బులు దోచుకున్న వ్యక్తిని చిత్తూరు 1 టౌన్ పోలీసులు అరెసు చేశారు. సుమారు 1,20 వేలు విలువ చేసే 12 గ్రాముల బంగారు నగలు , 80 వేలు విలువ గల నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం స్వాధీనం, మొత్తం విలువ 2 లక్షలు వుంటుందని తెలిపారు. దీనిపై ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు డిఎస్పి . సాయినాథ్ ఆధ్వర్యంలో, చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర, స్టేషన్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా విడిపోయి ముమ్మరంగా సదరు నేరానికి పాల్పడిన నిందితుడు చిత్తూరు పట్టణం, కొంగరెడ్డిపల్లి కి చెందిన అకీల్ అను అతనిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు 12 గ్రాముల బరువుగాల రెండు బంగారు నగలు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో వుంది. చిత్తూరు పోలీసులు నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటారని, ప్రజల భద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసు ఛేదింపునకు కృషి చేసిన ఆఫీసర్స్, ఐడి పార్టీ సిబ్బందిని చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి చిత్తూర్ డి ఎస్పి సాయి నాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఒకరు మృతి

- చావు బతుకుల మధ్య పోరాడుతున్న మరొకరు
- మృతులు పూతలపట్టు వాసులుగా గుర్తింపు

ప్రజాశక్తి - పూతలపట్టు: ఇద్దరు ప్రాణ స్నేహితులు ఏ కష్టం వచ్చిందో తెలియదు గానీ రైలుకు ఎదురుగా నిలబడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అందులో ఒకరు అక్కడికక్కడే చనిపోగా, మరొకరు ఆసుపత్రిలో చావుతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారు జామున వెంకటేశ్వరపురంలోని రైల్వే ట్రాక్ పై మూడో లైన్ మీద చోటు చేసుకుంది. ఈ విషయాన్ని శుక్రవారం రైల్వే ఎస్ఐ హరి చందన తెలిపారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు గ్రామానికి చెందిన ఉమేష్ చంద్ర(25), పొదలకూరు కి చెందిన పానెం వంశీ (24) ఇద్దరు మంచి మిత్రులు. వారి వ్యక్తిగత కారణాల వలన ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని గూడ్స్ రైలుకి ఎదురుగా నిలబడి ఆత్మహత్యకు పాల్పడ్డారు.నెల్లూరు రైల్వే పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా గూడ్స్ రైలు ఢీ కొనడం వలన అయినా గాయాల వల్ల ఉమేష్ చంద్ర అక్కడికక్కడే మరణించగా మరొక వ్యక్తి అయినా పానం వంశీ కొన ఊపిరితో ఉండగా నెల్లూరు రైల్వే పోలీస్ వారు గమనించి నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి 108 ద్వారా తరలించారు. వారి బంధువులకు సమాచారం అందించగా మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరులోని నారాయణ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతున్నాడు.

మహిళలు అరెస్టు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు బజార్ వీధిలో గల స్వర్ణ మహల్ అనే బంగారు దుకాణంలో గురువారం సాయంత్రం తమిళనాడు నుంచి వచ్చిన ఇద్దరు మహిళలు, సదరు నగల షాప్ యజమాని ని బంగారు కమ్మలు కావాలని అడుగగా, అతను బంగారు కమ్మలు చూపించాడు. అతని దృష్టిని మరిచిప్పిని మరల్చి సదరు షాప్ లోని ట్రేలోని 8 గ్రాముల బంగారు కమ్మలు వాటి విలువ రూ80వేలు వుంటుందని తెలిపారు. పోలీసు విచారించి కమ్మలు దొంగ లించడం నిజమేనని నిర్ధారణ చేసి వారిపై పలమనేరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి వారి వద్ద గల 8 గ్రాముల బంగారు కమ్మలను రికవరీ చేయడం చేశామని ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు.

లారీలు ఢీ

డ్రైవరు మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ముందు వెళుతున్న లారీని మరో లారీ ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని మొగిలి ఘాట్‌లో చోటుచేసుకుంది. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు.. తూర్పుగోదావరి జిల్లా జగ్గయ్యపేట కు చెందిన రామారావు కుమారుడు సూర్యచంద్ర (46) లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళూరు నుండి రాజమండ్రి కి చేపలను సంరక్షించే పొడరును తీసుకుని రాజమండ్రి కి వెళ్తుండగా వాహనం బ్రేక్ ఫెయిల్ అయ్యి ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో డ్రైవర్ సూర్యచంద్రకు గాయాల కాగా బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేపడుతుండగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేమాన్ని పరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

భార్యపై కత్తితో దాడి చేసిన భర్త అరెస్ట్

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలం దాసేగనూరు పంచాయతీ భరప్ప కొట్టాలు గ్రామంలో ఈనెల 17వ తేదీ భార్యపై కత్తితో దాడి చేసిన రాజేష్‌ను అరెస్టు చేసినట్లు డిఎస్పి పార్థసారథి, సీఐ శంకరయ్య తెలిపారు. తల్లి అనుమతి లేకుండా బాలికను వివాహం చేసుకున్న రాజేష్ భార్య గర్భవతిగా ఉండడంతో పుట్టింటిలో వదిలిపెట్టాడని, అయితే డెలివరీ అయి నాలుగు నెలలు కావస్తున్నా భార్య కాపురానికి రాలేదని తరచూ గొడవపడేవాడని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 17వ తేదీన పుట్టింటిలో ఉన్న భార్యపై రాజేష్ అతికిరాతకంగా కత్తితో దాడి చేశారని బాలిక తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు నేపథ్యంలో కేసు నమోదు చేసి రాజేష్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

కల్వర్టును ఢీకొని వ్యక్తి మృతి



రాజ్ కమల్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి -విజయపురం(నగరి) : మండలంలోని వీకేఆర్ పురం గ్రామం వద్ద శుక్రవారం మోటార్ సైకిల్ పై వస్తున్న రాజ్ కమల్ (35) కల్వర్టును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నగరి పట్టణం వీకేఎస్ లేఅవుట్‌లో కాపురం వుంటున్న రాజ్‌కమల్ శుక్రవారం తిరుత్తణిలో బంధువు మృతిచెందగా చూడడానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో వీకేఆర్ పురం వద్ద కల్వర్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రొంపిచర్ల వ్యక్తికి అరుదైన వ్యాధి!

ప్రజాశక్తి -రొంపిచర్ల: రొంపిచర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెంచురెడ్డిగారిపల్లి పంచాయతీ మూరే వాండ్లపల్లికి చెందిన పి నరసింహులు (39) విలేజ్ హార్టీ కల్చర్ సెక్రటరీగా బండకిందపల్లి సచివాలయంలో విధులు నిర్వర్తిసు న్నారు. ఈ వ్యక్తి గత నెల ఆగస్టులో విపరీతమైన కడుపు నొప్పితో పీలేరు, తిరుపతి ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు, సిటి స్కాన్ తీసున్నారు. అందులో స్ప్లీన్ యాప్సిస్ ఉందని తెలిసింది. అలా వున్నప్పుడు మెరుగైన చికిత్స కోసం వేలూరు సిఎంసికి వెళ్లి చికిత్స చేయగా అతనికి 'మెలియోయిడోసిస్ అని అక్కడ నిర్ధారణ చేశారు. ఈ వ్యాధి వానా కాలంలో బురద నీటిలో, బురద మట్టిలో, ఎక్కువగా చెట్ల మధ్యలో పనులు చేసే వారికి చెప్పులు లేకుండా, లేదా కాళ్లకు, చేతులకు గాయాలున్నపుడు ఈ వ్యాధి కారక క్రిములు ఆ గాయాల ద్వారా శరీరం లోకి ప్రవేశించి వ్యాధి కలుగజేస్తాయని వివరించారు. ఈ వ్యాధి అరుదుగా వస్తుందని, ఈ విషయం తెలిసిన వెంటనే వైద్యాధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు. వెంటనే ఆ గ్రామం, చుట్టు పక్కల గ్రామాల్లో సిబ్బంది సర్వే చేశారు. జిల్లా అధి కారులు స్పందించి వెంటనే రాపిడ్ రెస్పాన్స్ టీమ్ వచ్చి ఆ గ్రామంలో ఆ వ్యాధి వున్న వ్యక్తి ఇంటి చుట్టుపక్కల వారికి, వారి కుటుంబ సభ్యులకు రక్త నమూనాలు సేకరించారు. అతనితో కలసి పనిచేసిన వారికి కూడా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అమ్మాణ్ణ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపరువైజర్ పంకజ, పంచాయతీ సెక్రటరీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యాధికారులు

మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం పిహెచ్‌సి పరిధిలోని మూగనపల్లిలో 'స్వస్థ నారి సశక్త పరివార్'ను డాక్టరు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవంతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అని సూచించారు. ఈ నెల 20వ తేదీన తీర్థంలో ప్రత్యేక నిపుణులచే దీర్ఘకాలిక జబ్బుల నిర్ధారణ, చికిత్సకు అవకాశమున్న కారణంగా అందరూ ఈ సేవను వినియోగిం చుకోవాలని కోరారు.గర్భిణులు, బాలింతలు మంచి పోషణ తీసుకోవాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ విధంగా మాతృమరణం, శిశుమరణం తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ కాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సోమల: సోమల2 సచివాలయం వద్ద శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మా వేడుక కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, సూపరువైజర్ హరిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమల పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లిలో మహిళల ఆరోగ్యంపై అవగాహన

యాదమరి: సబ్ సెంటర్ల వద్ద స్వస్థ నారి సశక్త్ పరివార్ మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఎన్ఎం మదనిక తెలిపారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జంగాలపల్లి సచివాలయంలో డాక్టర్ అనిల్ కుమార్, నాయక్, యునాని వైద్యాధికారిణి డాక్టర్ తులసి లా ఆధ్వర్యంలో శుక్రవారం జంగాలపల్లి సచివాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాన్ని, మేల్ హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పి లు దుర్గా పాల్గొన్నారు.

సోమల: దిడ్డివారిపల్లి సబ్ సెంటర్ వద్ద స్వస్థ నారి సశక్త్ పరివార్ వైద్య శిబిరాన్ని మహిళల కోసం వైద్యాధికారి జయసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు విచ్చేశారు. 158 మంది వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకున్నారని ఏఎన్ఎం గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అమర్నాథ్, వైద్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి జనరల్ మెడిసిన్ వైద్యులు కారుకేయన్, స్త్రీల విభాగ నిపుణలు జెరీ నా, జనరల్ సర్జరీ నిపుణులు శ్రీనాథ్, చిన్నపిల్లల వైద్య నిపుణులు లోకేష్, దంత వైద్య నిపుణులు శాంతి, ప్రాథమిక ఆరోగ్య - కేంద్ర వైద్యులు విష్ణుప్రియ, వనజలు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 115 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు.



విజయపురంలో

'స్వస్థ నారి-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయపురం వైద్యాధికారి డాక్టర్ విష్ణు ప్రియ, తహశీల్దారు కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, మెడికల్ ఆఫీసర్ వనజ, సిహెచ్‌ఓ భాగ్యలక్ష్మి , సూపరువైజర్ చంద్రమోహన్ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తవణంపల్లి: తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సరకల్లు సచివాలయానికి చెందిన జి . గొల్ల పల్లె గ్రామము లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన వేలు , డాక్టర్ ప్రియాంక , కమ్యూనిటీ హెల్త్ అధికారి జ్ఞాన శేఖర్ పాల్గొన్నారు.